


కెరటం
( సామాన్యుడి ఆయుధం )
న్యూస్
శనివారం 17, ఆగష్టు 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఆరోగ్య ప్రదాతలకు అండగా నిలుద్దాం...

- కలకత్తా వైద్యురాలి ఘటనకు నిరసనగా
- నేడు ఐఎంఏ, ఐడీఏ ఆందోళన
- శనివారం ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు ప్రకటన
- ఖమ్మంలో నిరసన ర్యాలీ
- మానవతా వాదులు కలిసిరావాలని పిలుపు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

మొన్న కొలకత్తాలో ఒక పీజీ చేస్తున్న జూనియర్ వైద్యురాలిని దారుణంగా రేప్ చేసి చంపారు. ఆమెని ఎక్కడో ఉంటే చెయ్యలేదు.. ఆమె వర్క్ ప్లేస్ లో చేశారు. ఆమెను ఎంత దారుణంగా రేప్ చేసి చంపారో, పోస్టు మార్టం రిపోర్ట్ చదివితే తెలుస్తుంది. ఆమె రెండు కాళ్ళు 90 డిగ్రీలు అటు ఇటు లాగేసారు..ఈ పని చెయ్యటానికి కనీసం ఇద్దరు కావాలి. స్కల్ మీద చాలా ఫ్రాక్చర్స్ ఉన్నాయి. కళ్లద్దాలు పగిలి, గాజు ముక్కలు కంట్లోకి వెళ్లాయి. పెల్విక్ బోన్ అంటే తుంటెముక విరిగిపోయింది. ఇది క్షామ వాంచ కోసం చేసినట్టు లేదు..అత్యంత దారుణంగా హింసిస్తూ, పాశవిక ఆనందాన్ని పొందుతూ చేసిన ఘాతుకం. రిపోర్ట్ లో 150 గ్రాముల మిగతా 2లో..

# రేవంత్ చెప్పేదొకటి చేసేదొకటి..

- హరీష్ రావును రాజీనామా అడిగే హక్కు రేవంత్‌కు లేదు
- ప్రజాపాలన పేరుతో ప్రజాస్వామ్యాన్ని మంట గలిపిన రేవంత్
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ తాతా మధు
- కాంగ్రెస్ నేతలు గన్‌మెన్లను పక్కన పెట్టి పల్లెలకు వెళ్లాలి..
- రుణమాఫీపై చర్చిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి..
- విదేశాలకు వెళ్లి మన దేశం పరువు తీశాడంటూ సీఎంపై విసుర్లు

3లో



# కేటీఆర్ ఓ సంస్కార హీనుడు

- ఖమ్మంలో గర్జించిన మహిళా కాంగ్రెస్
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలతో వక్ర బుద్ధి బట్ట బయలు
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య
- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

2లో






# ఆరోగ్య ప్రదాతలకు అండగా నిలుద్దాం...

(మొదటిపేజీ తరువాయి..)

సెమెన్( వీర్యం) ఉన్నట్టు నిర్ధారించారు. సో ఇది ఒక్కడి పని కాదు..ఖచ్చితంగా ఇంకొక ఇద్దరు ముగ్గురు ఉండే ఛాన్స్ ఉంది. ఇప్పటి వరకు ఒక్కడే దొరికాడు. ఆ కాలేజ్ ప్రిన్సిపల్ రాజీనామా చేస్తే, మమతా బెనర్జీ ప్రభుత్వం అతనికి వెంటనే వేరే పోస్టింగ్ ఇచ్చింది. ఒక్కడినే పట్టుకోవటం వల్ల కొంత మందిని సేవ్ చేస్తున్నట్టు కనిపిస్తుంది. ఇప్పుడు ఒక్క సారిగా దేశం మొత్తం స్పందించింది. డాక్టర్లతో పాటు దేశంలో నిరసనలు వ్యక్తం చేస్తున్నారు.

**నేడు ఖమ్మంలో ఐఎంఏ, ఐడీఏ నిరసన**

కలకత్తా వైద్యురాలి దారుణ ఘటనకు నిరసనగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), ఇండియన్ డెంటల్




అసోసియేషన్ (ఐడీఏ) దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చింది. ఆ పిలుపులో భాగంగానే ఖమ్మంలో ఆందోళన వ్యక్తం చేసేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.కంభంపాటి నారాయణరావు, డా.కే.జగదీష్ బాబు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి డా. దుగ్గినేని చలపతిరావు, రాష్ట్ర కోశాధికారి డా.దండా నవీన్, ఐడీఏ ఖమ్మం జిల్లా అధ్యక్షులు డా. సురేష్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి డా.నాగుబండి కిరణ్ కుమార్, ప్రముఖ దంత వైద్య నిపుణులు డా.పరుచూరి వెంకటేశ్వరరావు, డా. మిక్కిలినేని విజయ్ కుమార్, డా. సిహెచ్ వీఆర్ నాగేశ్వరరావు, డా. కుతుంబాక శ్రీరామ్, తదితరులు శుక్రవారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఐఎంఏ, ఐడీఏ జాతీయ కమిటీ పిలుపులో భాగంగా శనివారం అన్ని ప్రయివేటు హాస్పిటల్లో ఓపీ (అవుట్ పేషెంట్) సేవలు నిలిపివేసి తమ నిరసన వ్యక్తం చేస్తున్నామని అయా అసోసియేషన్ ప్రతినిధులు కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు. ఐఎంఏ, ఐడీఏ ఆధ్వర్యంలో జరిగే నిరసన కార్యక్రమంలో మానవత్వం చాటుకుందాం... దుర్మార్గుల చేతిలో దారుణమైన హత్యకు గురైన వైద్యురాలి హంతకులకు కఠినమైన శిక్షలు పడేంత వరకు పోరాడుదాం...

# కేటీఆర్ ఓ సంస్కార హీనుడు

- ఖమ్మంలో గర్జించిన మహిళా కాంగ్రెస్
- మహిళలపై అనుచిత వ్యాఖ్యలతో వక్రబుద్ధి బట్ట బయలు
- జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య
- కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** మహిళా అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కేటీఆర్ తీరు ఓ సంస్కార హీనున్ని తలపిస్తోందని జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మండిపడ్డారు. మహిళలపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు




తూ.. పది ఏండ్లు అధికార మదంతో ఉండి ఇవాళ అధికారం లేకపోయేసరికి కేటీఆర్ కు పిచ్చి ఎక్కినట్టు ఉంది అని ఎద్దేవా చేశారు. మహిళల కు ఫ్రీ బస్ అవకాశం కల్పిస్తే వారు ఆర్థికంగా, సామాజికంగా గౌరవంగా జీవిస్తుంటే ఫ్రీ బస్ లో డ్యాన్స్ లు వేయండి అంటూ అవహేళన చేయడం మహిళల పట్ల కేటీఆర్ కు ఉన్న గౌరవం ఏ పటిదో అర్ధం అవుతుందని అన్నారు. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మహిళల పట్ల కేటీఆర్కి ఉన్న చిన్న చూపుకు నిదర్శనం అని అన్నారు. గత పది సంవత్సరాలు హైదరాబాద్లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది అని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్నామని. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి ప్రశ్నించారు. బేషరతుగా మహిళా సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మైనారిటీ, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,సయ్యద్ గౌస్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాలగంగాధర్ తిలక్,రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజీ నాయక్,మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, వాసిం,మహమూద్, ముజాహిద్దీన్, భూక్యా సురేష్, పుల్లారెడ్డి, హారికారెడ్డి, సుజాత, భవాని, దామా స్వరూప , వేజండ్ల సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

# అఫ్జల్ మృతిపట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం

**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:**రఘునాథపాలెం మండలం రాంక్యతండా కు చెందిన సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ అఫ్జల్ గారి మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారి భౌతికకాయానికి బీఆర్ఎస్



నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ద్వారా మాజీ మంత్రి పువ్వాడ పిఏ చిరుమామిళ్ల రవికిరణ్ 10 వేల రూపాయల ఆర్థికసహాయాన్ని అందజేసి, కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## మరణంలోనూ భర్తకు తోడుగా వెళ్లిన భార్య



**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు తీవ్ర విషాద ఘటన చోటు చేసుకుంది. వృద్ధ దంపతులు నిమిషాల వ్యవధిలో మృతి చెందటం ఆ కుటుంబాన్ని కలచి వేసింది. మణుగూరులో నివాస ముండే కొమ్ము సోమయ్య తన వ్యవసాయ పొలంలో పనులు నిర్వహిస్తుండగా అకస్మాత్తుగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో పొలం లోనే కుప్పకూలి పోయి ప్రాణాలు విడిచాడు.మధ్యాహ్నం దాటిన భర్త ఇంటికి రాకపోవడంతో భార్య కొమ్ము శంకరమ్మ, అతని కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఇంటికి సోమయ్య మృతదేహం చేరుకోవడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. భర్త సోమయ్య మృతి చెందడంతో తట్టుకోలేని శంకరమ్మ నిమిషాల వ్యవధిలోనే గుండెపోటుకు గురై కుప్పకూలిపోయింది. వెంటనే బంధువులు ఆమెను హాస్పిటల్కు తరలించినా, అప్పటికే ఆమె మృతి చెందిందని డాక్టర్ తెలిపారు. దుఃఖంలో ఉన్న ఆ కుటుం బం మరింత కుంగిపోయిం ది. వీరికి ముగ్గురు కుమా రులు అంతా వేరే ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. మణుగూరులో అంటూ వ్యవసాయ పనులు చూసు కునే దంపతులు ఇద్దరు ఇలా గంట వ్యవధిలోనే చనిపోవడంతో అందరిని కలచివేసింది. ఒకరి తరువాత ఒకరు వృద్ధ దంపతులు మృతిచెందడం తో ఆ కుటుంబం తీవ్ర దుఃఖ సాగరంలో మునిగిపోయింది. ఎంతో అన్యోన్యంగా ఉండే సోమయ్య-శంకర మ్మ దంపతుల మృతితో వారు నివాసముండే, బాలా జీ నగర్లో విషాదఛాయలు అలుముకున్నాయి, వృద్ధ దంపతుల మృత దేహాలను చూసి బంధు వులు, స్థానికులు కన్నీటి పర్యంతం అయ్యారు.

## ఆడపడుచులకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- రాయల నాగేశ్వరావు, గిడ్డంగుల సంస్థ చైర్మన్




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మహిళలు ఆర్టీసీ బస్సుల్లో బ్రేక్ డాన్సులు రికార్డింగ్ డాన్స్ చేయి చేసుకోవచ్చని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు జుగుప్సాకరంగా ఉన్నాయని రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విమర్శి ంచారు.. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనంచేశారు..ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేటీఆర్ వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కేటిఆర్ తక్షణమే మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు..ఆడవాళ్లు బస్సుల్లో కుట్లు అల్లికలు చేసుకుంటే తప్పేంటి, సమయం వృధా చేయకుండా పనిచేసుకోవడం తప్పా అని ప్రశ్నించారు.. కేటీఆర్ పై కేంద్ర, రాష్ట్ర మహిళా కమిషన్లు కేసు నమోదు చేయాలని కోరారు.. కేటీఆర్ అహంకారంతో మాట్లాడుతున్నారని విమర్శించారు.. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోండి గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పిన మీకు బుద్ధి రావట్లేదు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు..ఇప్పటికైనా మీ అహంకారమైన మాటలు మానుకోని మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ చెప్పేదొకటి చేసేదొకటి..

- **హరీష్ రావును రాజీనామా అడిగే హక్కు రేవంత్‌కు లేదు**
- **ప్రాజపాలన పేరుతో ప్రాజస్వామ్యాన్ని మంట గలిపిన రేవంత్**
- **అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ తాతా మధు**
- **కాంగ్రెస్ నేతలు గన్‌మెన్లను పక్కన పెట్టి పల్లెలకు వెళ్లాలి..**
- **రుణమాఫీపై చర్చిస్తే వాస్తవాలు వెల్లడవుతాయి..**
- **విదేశాలకు వెళ్లి మన దేశం పరువు తీశాడంటూ సీఎంపై విసుర్లు**



హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు 16

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు చెప్పేదొకటి చేసేదొకటి.. రెండు లక్షల రుణమాఫీ పూర్తిచెయ్యకుండానే మాజీ మంత్రి హరీష్ రావును రాజీనామ అడిగే హక్కు రేవంత్‌కు లేదు.. కాంగ్రెస్ నేతలు గన్‌మెన్లను పక్కన పెట్టి పల్లెలకు వెళ్లాలి.. బహిరంగంగా రైతులను విచారించాలి.. అప్పుడే రుణమాఫీపై వాస్తవాలు వెల్లడవుతాయి.. అంటూ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారంటీలు, రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోగా పూర్తి చేస్తే మాజీ మంత్రి హరీష్‌రావు తన పదవికి రాజీనామా చేస్తానన్నారు. ఆ రాజీనామా లేఖను గతం లో గన్ పార్కు వద్ద మీడియాకు ఇచ్చారకూడా. హరీష్ రావు ఆ లేఖ లో పేర్కొన్న ఏ ఒక్క అంశాన్ని సీఎం రేవంత్ అమలు చేయలేదు, అలాంటపుడు హరీష్ రావు ను రాజీనామా అడిగే హక్కు రేవంత్ కు ఎక్కడిదని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ విమర్శించారు. కేసీఆర్ లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తే కేటాయించింది 17 వేల కోట్ల రూపాయలు, మరి రేవంత్ రూ.2 లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తానని కేటాయించినది కూడా రూ. 17 వేల కోట్లే ఇదెలా సాధ్యం అని తాతా మధుసూదన్ ప్రశ్నించారు. రుణమాఫీలో ఉన్న మతలబు ఏంటో తెలియాలంటే కాంగ్రెస్ నేతలు గన్ మెన్లను పక్కన బెట్టి గ్రామాలకు వెళ్ళాలని సూచించారు. పల్లెల్లో ప్రజలతో ముఖాముఖి సదస్సులు పెట్టి రుణమాఫీ పై చర్చించాలి. అపుడు తెలుస్తుంది రైతుల్లో ఉన్న ఆగ్రహం ఎంతో అని కాంగ్రెస్ నేతలకు హితవు పలికారు. ప్రజా పాలన అని చెప్పి సీఎం రేవంత్ ఆగస్టు 15న ఖమ్మం లో ప్రజాస్వామ్యాన్ని మంటగలిపారని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మండిపడ్డారు. సీఎం ఖమ్మం టూర్ సందర్భంగా అన్ని పార్టీల వాళ్ళను పోలీసులు అరెస్టు చేశారనీ, కంచెలు తొలగించమంటే ఇదేనా ? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి చెప్పేదొకటి చేసే దొకటనీ, యెన్నో పోరాటాలు చేసి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గౌరవంగా ఉండాలని కోరుకున్నది కేసీఆర్ మాత్రమేనని అన్నారు. తుపాకీ ఎక్కుపెట్టి, ఉద్యమానికి సంబంధం లేని వ్యక్తి ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయన భాష, ఆయన వేషం దేశ గౌరవం తగ్గించేలా ఉన్నాయనీ, విదేశాలకు వెళ్లి మన దేశం పరువు తీస్తున్నాడని ధ్వజమెత్తారు. నాలుగుకోట్ల ప్రజలకు నువ్వు మొదటి ప్రతినిధివి. పీసీసీ హోదా లో నీకు నచ్చినట్లు ఉండు, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదా లో ఎలా మాట్లాడాలో తెలియదని రేవంత్ రెడ్డికి చురకలు అంటించారు. కొండారెడ్డి పల్లె లోనో కొడంగల్ లోనో మామూలు నాయకుడిగా ఉంటె నీ భాష నీ ఇష్టం.. రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి అంత చిల్లరగా మాట్లాడితే తెలంగాణ పరువు పోతుందని బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ హితవుపలికారు. రేవంత్ ప్రవర్తన ముఖ్యమంత్రి పదవి స్థాయిని దిగజార్చేలా ఆయన తీరు ఉందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సూచించారు.

## భే షరతుగా సీఎం రేవంత్ రెడ్డి రాజీనామ చెయ్యాలి...

- **బీఆర్ఎస్ నేత బొమ్మెర రామ్మూర్తి**



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ : ఎంపీ ఎన్నికలకు ముందు ఓట్ల కోసం 41 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీ చేస్తానని కనబడిన దేవుళ్ళ దగ్గర ఒట్టేసి, రైతులను నమ్మించి,మోసం చేసి,18 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేసి రైతుల నోట్లో మట్టి కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి భే షరతుగా ముక్కు నేలకు రాసి,రైతులకు క్షమాపన చెప్పి ఇచ్చిన మాట తప్పినందుకు తన సీఎం పదవికి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేస్తున్నాను. మాట ఇచ్చింది మీరు, మోసం చేసింది మీరు, మాట తప్పింది మీరు, పచ్చి అబద్దాలు ఆడుతున్నది మీరు, కాబట్టి రాజీనామ చెయ్యాల్చింది కూడా మీరే.. మా హరీష్ రావు ని రాజీనామా చెయ్యమని అడిగే హక్కు, అర్హత మీకు లేదు, రైతు రుణమాఫీతో పాటు ఆరు గ్యారంటీలను అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని 26 ఏప్రిల్ నాడు బహిరంగ లేఖ రాసారు దానికి కట్టుబడి ఉన్నాం. పోనీయ్ అమలు పరిచిన, ఒకటో, రెండో గ్యారంటీలనైనా సక్రమంగా, కటింగు లేకుండా, కోతలు లేకుండా అమలు చేసారా..? ఏమైంది మీరు ఇస్తానన్న ఆసరా నెలకు 4000/– పెన్షన్,ఎటుపోయినయ్ మహిళలకు మీరు ఇస్తానన్న నెలకు 2500/–మహాలక్ష్మి, ఎక్కడబోయింది మీరు అందరికీ ఇస్తానన్న 15000 రూపాయల రైతు బరోసా..? ఎవరి అకౌంట్లో పడ్డయ్ మీరు ఇస్తానన్న 15000– కౌలు రైతుల రైతు భంధు, ఏ దేవుడి గుడిలో వేసారు మీరు ఇస్తనన్న 12000/– రైతు కూలీల కష్టార్జితం, మీరు ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఏదీ..? మీరు ఇస్తానన్న విద్యార్థి యువతులకు స్కూటీలు ఏ రూటులో పోయాయి...? ఎప్పుడిస్తారు 10, ఇంటర్, డిగ్రీ, పీజీ, పీహెచ్ డీ పాసైన ఎస్సీ,ఎస్టీ విద్యార్థుకు విద్యా ధీవెన..? మీరు ఇస్తానన్న దళిత భంధు, బీసీ భంధు,గిరిజన బందు మీకు దగ్గరగా ఉన్న ఏ బందువు ఇంట్లో ఉన్నాయి...? ఇలా ..చెప్పుకుంటూ పోతే మీ బ్రతుకు బస్టాండ్ కాదు,చిప్ప కూడే...ముందుంది ముసుర్ల పండుగ అని బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ మాజీ ఇంచార్జీ, జిల్లా నేత బొమ్మెర రామ్మూర్తి అన్నారు.

## గీతా మందిర్‌లో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:శ్రీ వేణుగోపాల స్వామి (గీతా మందిర్) దేవాలయం నందు శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతంలో భాగంగా కుంకుమ పూజా కార్యక్రమంలో 50 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను దేవాలయం అధ్యక్షుడు గొండెల సూర్యప్రకాష్ రావు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దేవాలయ ప్రధాన అర్చకులు రాయప్రోలు విజయకుమార్ శర్మ మహిళా భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు. ఈ కార్యక్రమంలో మెడిమిక్స్ డిస్ట్రిబ్యూటర్ మహిళా భక్తులకు విసనకరలు సోపులు అందజేశారు.

## కన్నుల పండువగా కుంకుమపూజ

- **శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో భారీగా తరలివచ్చిన మహిళలు**









ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ : ఖమ్మంలోని శ్రీ గుంటు మల్లేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం సాయంత్రం సామూహిక కుంకుమపూజ కార్యక్రమం కన్నుల పండువగా ఘనంగా నిర్వహించారు. అలయ అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, దాములూరి కృష్ణ శర్మ, కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరావు, తోటకూర వెంకటేశ్వర్లు, భక్త బృందం సభ్యులు మాడిశెట్టి మదన్మోహన్ శ్రీనివాసరావు, కందికట్టు సదాశివరావు, బొడ్డ హరి ప్రసాద్,గూడెపు నాగరాజు, తాడేపల్లి శంకర్, సభ్యులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అర్చకులు దాములూరి వీరభద్ర శర్మ, దాములూరి కృష్ణ శర్మ మాట్లాడుతూ.. శ్రావణమాసం అత్యంత ప్రాముఖ్యత కలిగిన మాసం అన్నారు. ప్రధానంగా స్త్రీలు సర్వసౌఖ్యములు పొందేందుకు వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమాలు నిష్టగా నిర్వహిస్తారని వారు అన్నారు. మాసాలలో 'శ్రావణమాసం' చాలా ప్రత్యేకమైనది, విశిష్టమైనది. శివకేశవులు అనే భేదము లేకుండగా ఇద్దరినీ పూజించే మాసం శ్రావణమాసమని వీరభద్ర శర్మ, కృష్ణ శర్మ తెలిపారు. జ్యోతిష్యశాస్త్ర ప్రకారము చంద్రుడు శ్రవణా నక్షత్రానికి దగ్గరగా ఉండటం వల్ల ఈ మాసానికి శ్రావణమాసం అనే పేరు వచ్చిందని తెలిపారు. శ్రీమన్నారాయణుని జన్మ నక్షత్రము శ్రవణ నక్షత్రమని, శ్రావణ మాసము లక్ష్మీదేవికి చాలా ప్రీతియని పురాణాలు తెలుపుతున్నాయి. శ్రావణ మాసంలో కృష్ణావతారము, హయగ్రీవ అవతారము జరిగాయని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి. శ్రావణమాసంలో అన్నిరోజులు పవిత్రమైనవేనని వారు తెలిపారు.

# మాటల్లో జీవం లేదు రైతులకు ఊతం లేదు

- రైతులను, వైరా ప్రజలను నిరాశ పరిచిన ముఖ్యమంత్రి సభ
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు



**వైరా టౌన్, కెరటం న్యూస్ :** వైరా నియోజకవర్గ కేంద్రం లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సాగుకు జీవం రైతుకు ఊతం సభ రైతులను, వైరా ప్రజలను నిరాశ పరిచింది అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. శుక్రవారం వైరా బోడేపూడివెంకటేశ్వరరావు భవన్ లో జరిగిన సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు 2026 ఆగస్టు 15 నాటికి పూర్తి చేస్తామని హామీ తప్ప ఏ ఇతర అంశాలపై స్పష్టత లేదని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ కు ఈ బడ్జెట్లో కేటాయించిన 687 కోట్లు రూపాయలు నిధులు మిగిలిన భూసేకరణ పరిహారం చెల్లింపులు కూడా సరిపడవు అని ముఖ్య మంత్రి హామీ ప్రకారం రెండు సంవత్సరాల్లో ప్రాజెక్ట్ సంపూర్ణంగా పూర్తి కావాలంటే అవసరమైన ఎనిమిది వేల కోట్ల రూపాయలు గ్రీన్ చానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాల్సి అవసరం ఉందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ప్రధాన కాలువ నాగార్జున సాగర్ ఎడమ కాలువ లింక్ కెనాల్ రాజీవ్ సాగర్ కు భూములు ఇచ్చిన రైతులకు కనీసం పరిహారం కూడా ముఖ్యమంత్రి ప్రకటించలేదని రాంబాబు అన్నారు,భూ పరిహారం ఎకరాకు ఏబై లక్షల రూపాయలు అందించాలి అని కోరారు. రైతు రుణమాఫీ మూడు విడతల్లో 22,37,848 మంది రైతులకు 17,933 కోట్ల రూపాయలు విడుదల చేసింది మిగిలిన రైతులకు నాలుగో విడత ఎప్పుడు అనేది ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులు స్పష్టత ఇవ్వకుండా రైతున్నలకు రుణ విముక్తి అంటూ దాటవేత ధోరణి ప్రదర్శించారు, ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించిన 32.50 లక్షల మంది రైతులు 31 వేల కోట్ల రూపాయలు లో మిగిలిన 10,12,152 మంది రైతులు 13,067 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ ఎప్పుడు పూర్తి చేస్తారో అని రైతులు సభ నుంచి నిరాశతో వెనుదిరిగారు , ముఖ్యమంత్రి చేతులు మీదుగా రుణమాఫీ చెక్కలు అందిస్తామని రైతులను పిలిచి చెక్కులు ఇవ్వలేదని అన్నారు,రేషన్ కార్డులు లేని 6 లక్షల మంది రైతులు కుటుంబ నిర్ధారణ పూర్తి చేసి రుణమాఫీ నిధులు విడుదల గడువు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రూపాయలు మించి అప్పు ఉన్న రైతులను ముందస్తు గా చెల్లింపు చేయాలంటే వ్యవసాయ సీజన్లో రైతులు డబ్బులు ఎక్కడ తీసుకువచ్చే పరిస్థితి లేదని రైతు అప్పు ఎంత ఉన్న ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రూపాయలు రైతు ఎకౌంటుకు జమ చేయాలని డిమాండ్ చేశారు సాగుకు జీవం రైతుకు ఊతం సభలో ముఖ్యమంత్రి ప్రసంగం మధ్యలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జోక్యం చేసుకుని రైతు భరోసా,పంటల బీమా పై వివరించాలని కోరారు అయిన స్పందించ లేదు. వ్యవసాయంలో 40 శాతం సాగు దారులు గా ఉన్న కౌలు రైతుల జీవంకు ఊతం లేని సభ గా వైరా సభ మిగిలింది అన్నారు. ముఖ్యమంత్రి సాగు కు జీవం రైతుకు ఊతం సభ రోజు నే ఖమ్మం జిల్లా రుఘునాథపాలెం మండలం పాపడపల్లి లో ఆదర్శ రైతు ఇనపాల మాధవరావు ఆత్మహత్య జరిగింది అని రైతుకు ఊతం రావాలంటే రుణమాఫీ సంపూర్ణంగా చేయడం, రైతు భరోసా తోపాటు పంటల బీమా పథకం, అమలు తోపాటు రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయ విధానం రూపొందించాలి అని కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు నిర్ణయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైరా నియోజకవర్గ కేంద్రం లో సభ సందర్భంగా వైరా అభివృద్ధి కి ప్రత్యేక నిధులు ప్రకటిస్తారు అని వైరా ప్రజలు ఆశపడి భంగపాటు గురి అయ్యారు అని అన్నారు, వైరా నుంచి తల్లాడ వైపు జాతీయ రహదారి రెండు వైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం, వైరా మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ లేక పినపాక బ్రిడ్జి క్రింది డంపింగ్ చేయడం, వాసవి కళ్యాణ మండపం రహదారి డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం వైరా బస్టాండ్ ఎదురుగా పాత కూరగాయల మార్కెట్ రోడ్డు నిర్మాణం, వైరా రిజర్వాయర్ చుట్టూ ట్యాంక్ బండ్ నిర్మాణం ప్రభుత్వ డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాలలు నిర్మాణం, రింగ్ రోడ్డులో షాపింగ్ సముదాయం నిర్మాణం మునిసిపాలిటీ విలీన గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాల్సి ఉన్న స్థానిక శాసన సభ్యులు వేదిక పై నుంచి విజ్ఞప్తి చేసిన సానుకూల స్పందన రాలేదు అన్నారు వైరా సభ రైతులు, ప్రజలను నిరాశ పరిచింది అని రాష్ట్ర ప్రభుత్వం వైరా నియోజకవర్గ కేంద్రం అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, చివరి విడత రైతు రుణమాఫీ తుది గడువు ప్రకటించాలని, రైతు భరోసా తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ మండల కార్యదర్శి తోట నాగేశ్వర రావు, రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, పైడిపల్లి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడిలా చక్కర్లు కొట్టిన అమాత్యుడు

- ఖమ్మంలో ద్విచక్ర వాహనంపై పర్యటించిన మంత్రి తుమ్మల







**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు త్రీ టౌన్ ప్రాంతంలో నగరంలో ద్విచక్ర వాహనంపై మున్సిపల్ కమిషనర్, నగర మేయర్ గారితో పర్యటించి పలు సమస్యలు తెలుసుకుని తగు సూచనలు జారీ చేసి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం ఖమ్మం మార్కెట్ ఏరియా మరియు ప్రకాష్ నగర్ లో పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. దంసలాపురం ఎగ్జిట్ పాయింట్ దగ్గరికి వెళ్లి ఎగ్జిట్ పనులను పరిశీలించి త్రీ టౌన్ ప్రాంతానికి కలిపే రోడ్డుని డబల్ రోడ్డు ఏర్పాటునీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య నగర మేయర్ పూనకొల్లు నీరజ,సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి , తిలక్ ,తల్లాడ రమేష్ , ఆళ్ల అంజిరెడ్డి, కొప్పెర ఉపేందర్, గజ్జల వెంకన్న,వల్లపు ఉపేందర్, ఖాదర్ బాబా,మందడపు బ్రహ్మారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**శ్రీనిధి కళాశాల ఛైర్మన్ ప్రిన్సిపల్ అనిల్ కుమార్ నెహ్రూ అధ్యక్షతన శ్రీనిధి డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎస్ జె కేయం విద్యా సంస్థల డైరెక్టర్ డి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే యువత ఉన్నత శిఖరాలకు వెళ్తారని సంభోదించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల ఆశయాల మేరకు మంచి ప్రవర్తనతో విద్యని కొనసాగించాలని ఈ పోటీ ప్రపంచంలో తమ గమ్యాన్ని చేరుకోవాలంటే కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని విద్యార్థులకి తెలిపారు. డిగ్రీ కాలజీ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ కాలెజ్ ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ రమేష్, డిగ్రీ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు, ఏ వో సాంబ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో మెగా రక్త దానం శిబిరం



**వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి** ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కార్డ్యాక్ వెయిటింగ్ హాల్ నందు విశ్వ చారిటబుల్ ట్రస్ట్ వారు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ డిడి కస్తాల సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల రవికుమార్ , స్తంబద్రి హాస్పిటల్స్ డాక్టర్ గట్టినేని సురేష్ , ఎస్బిఐ మేనేజర్ వివి సాగర్ లు పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. సకాలంలో రక్తం అందక ఎంతో మంది తమ ప్రాణాలని కోల్పోతున్నారని,విశ్వ చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం ఆలోచించి కొంతమంది ప్రాణాలైనా కాపాడాలని ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. రానున్న రోజుల్లో తమ సహాయ సహకారాలను అందిస్తామని పేర్కొన్నారు . గతంలో ఈ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలను చేపట్టామని అలాగే ముందు ముందు



మరెందరికో ఉపయోగపడేల కార్యక్రమాలను నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ పాపగంటి శ్రీధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నె సురేష్, పగిడిపల్లి హరీష్, మంద సతీష్ , మోదుగు బాబు, దర్శి కమల్, మురళి ,పాపారావు, కే.బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పార్టీ కోసం కష్టపడ్డా వారికి ప్రాధాన్యత ఇవ్వాలి...



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: 2014 నుంచి 2024 వరకు కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేసిన వారికే గుర్తింపు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలను మన గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు అందరూ వారికి సపోర్ట్ చేయాలని ఈ యూత్ కాంగ్రెస్ గార్ల మండల అధ్యక్షులు ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి వారిని గెలిపించాలని పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కార్యక్రమాలు చేసిన వారికే మద్దతు ఇవ్వాలని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు షైక్ యాకుబ్ పాష ఒక ప్రకటనలో కోరారు..

## కాంగ్రెస్ పార్టీకి గంగావత్ అశోక్‌కు ఎలాంటి సంబంధం లేదు

- మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి బరిలో ఉన్నట్లు ప్రచారం చేసుకుంటున్న గంగావత్ అశోక్ కు మండల కాంగ్రెస్ పార్టీకి ఆటువంటి సంబంధం లేదని గార్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దని యాకుల రామారావు తెలిపారు. మండల యూత్ కాంగ్రెస్ ఆధ్యక్షుని ఎన్నికల బరిలో 1,అందనాల. రాజీవ్ నాయుడు, 2,గుడిచుట్లు నవీన్,3,మాలోత్.రంజిత్,లు పోటీలో ఉన్నారని తెలిపారు .మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు గమనించి కాంగ్రెస్ పార్టీ కొన సాగుతున్న వారికే మాత్రమే సహకరిం చాలని ఈ సందర్భంగా ఆయన పార్టీ శ్రేణులను కోరారు...

## కేటీఆర్ మహిళలపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి : రాష్ట్ర మహిళల పట్ల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడాన్నీ నిరసిస్తు శుక్రవారం గార్ల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షుడు దనియాకుల రామారావు ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ సెంటర్ లో కెటిఆర్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కేటీఆర్ రాష్ట్ర మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దనియాకుల. రామారావు, ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ బపన పల్లి సుందర్, మండల నాయకులు చిలక బాబు, కోల కుమార్ గౌడ్ పిల్లలమర్రి వీరస్వామి, గులగుట్ల బాబు, ఇస్లవత్ రంజీ, లెనిన్, గుగులోత్ హరి, మూడ్ రాము,పఠాన్ ఇమ్రాన్ ఖాన్, భూక్య భీమా,గుగులోత్, వినోద్, బి.రాం కుమార్, బి.అశోక్, బి.రాంసింగ్ , కడియం.వెంకన్న, రెడ్డి, నాగరాజు,ఆస్మాద్, తదితరులు పాల్గొన్నారు...

# యస్.బి.ఐ.టి. విద్యార్థికి జిల్లా కలెక్టర్ ప్రశంసలు

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

సమాజంలో విప్లవాత్మక మార్పులన్నీ సృజనాత్మకతతోనే సాధ్యమయ్యాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహించిన “ఇంటింటా ఇన్నోవేటర్” కార్యక్రమంలో తమ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థి శివకౌషిక్ ఆలోచనకు కలెక్టర్ ముజామిల్ ఖాన్ ద్వారా ప్రశంసాపత్రం అందుకున్నారని వారు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో తమ విద్యార్థి శివకౌషిక్ ప్రశం సలు పొందటం పట్ల కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా.జి. ధాత్రి అభినం దించారు. రాష్ట్ర ప్రభుత్వం వారి తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్)



ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆలోచనలను ఆహ్వానించగా శివకౌషిక్ పంపిన ప్రతిపాదన ఎంపిక అయిందని వారు తెలిపారు. తెలం గాణా స్టేట్ ఇన్నోవేషన్ సెల్ వారి ఆధ్వర్యం లో సమాజానికి ప్రయోజనకర ఆలోచనలను ఆహ్వానించిందని తద్వారా ఎంపికైన సృజనాత్మక ఆలోచనలకు తుది రూపును అందిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటుగా సమాజం పట్ల ఆసక్తి కలిగి ఉండాలని, తద్వారా సమాజ శ్రేయస్సులో తమ వంతు బాధ్యతను కలిగి ఉండాలని వారు సూచించారు. ఈ సందర్భంగా ప్రశంసలు అందుకున్న విద్యార్థి శివకౌషిక్ ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జ్ డా. యన్. శ్రీనివాసరావు, డా. స్ఫూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా. జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# డ్రై డేను పకడ్బందీగా అమలు చెయ్యాలి

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ ఆర్.వి. కర్ణన్ అన్నారు. శుక్రవారం కమీషన ర్, కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి అధికారులతో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ నియంత్రణ, వైద్య ఆరోగ్య శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ మాట్లాడుతూ, జిల్లాలోని పలు ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాలతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లోను డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని, డెంగ్యూ నియంత్రణ పై వైద్య ఆరోగ్య శాఖతోపాటు స్థానిక సంస్థలు చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రై డే కార్యక్రమాల వల్ల దోమల వృద్ధిని అరికట్ట వచ్చన్నారు. పరీక్షలు పెంచాలని, పాజిటివ్ వచ్చినచో, సంబంధికులు, చుట్టుప్రక్కల నమూనాలు సేకరించడం, నియంత్రణ చర్యలు చేపట్టడం చేయాలన్నారు. ఫీవర్ సర్వే రెగ్యులర్ గా చేయాలన్నారు.సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి, గ్రామాల్లో, వార్డుల్లో ఇంటింటికి తిరగ డం, ప్రజల్లో అవగాహన కల్పించడం చేయా లన్నారు. నీరు నిల్వ లేకుండా చూడడం, యాంటీ లార్వా ఆపరేషన్ చేపట్టడం చేయా లన్నారు. వచ్చే 2-3 నెలలు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో డెంగ్యూ తో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాల న్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొ నేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభు త్వ ఆసుపత్రులలో సేకరించే నమూనాలు టి హబ్ కు, ప్రయివేట్ ఆసుపత్రుల నమూనా లు ఐడిఎస్పి ల్యాబ్‌లకు పరీక్షలు చేయించాల ని అన్నారు. ప్లేట్లెట్ కౌంట్ పై ప్రజల్లో భయం పోగొట్టి తగు చికిత్స అందించాలని అన్నారు. ప్లేట్లెట్, బ్లడ్ సరిపోవునంతగా అందుబాటులో ఉండేట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టాలని ఆయన తెలిపారు. కావాల్సిన మందులకు ఇండెట్ పంపాలన్నారు. మంజూరు పోస్టులు భర్తీ చేయాలన్నారు.అంతకుముందు కమీష నర్ కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రా న్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం లో రెఫరల్, అంబులెన్స్, డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి లు వివరాలు అడిగి, రెగ్యులర్ గా పర్యవేక్షణ చేస్తున్నది అడిగారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసు కున్నారు. ఆయుష్ ఓపి రోజువారి ఎంతమ ంది వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని, మెరుగైన సేవలు అందించి నమ్మకం పెంచాలని అన్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకై పారిశుద్ధ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లా ప్రధాన ఆసుప త్రిని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమీషనర్ జిల్లా కలెక్టర్ తో కలిసి తనిఖీ చేశారు. రేడియాలజీ కేంద్రాన్ని పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నా రు. మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగారు. పరీక్షల రిజిష్టర్ పరిశీలిం చారు. టీ హబ్ కేంద్రాన్ని పరిశీలించారు. డెంగ్యూ పరీక్షల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి రోజువారి వస్తున్న పరీక్షల శాంపిల్స్, ఏ ఏ పరీక్షలకు ఎక్కువగా శాంపిల్స్ వస్తున్నది, టి హబ్ లో ఎన్ని రకాల పరీక్షలు చేపడుతున్న ది, ఎంత వ్యవధిలో పరీక్షా ఫలితాలు అంద జేస్తున్నది వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం దానవాయిగూడెంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి డ్రై డే కార్యాచరణ



చేపట్టారు. ఇంటింటికి వెళ్లి, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలని, నీటి నిల్వలో దోమలు వృద్ధి చెందుతాయని, నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు రాకుండా స్థానిక సంస్థలు చర్యలు చేపట్టాలని, వ్యాధులు వచ్చిన చోట వెంటనే చికిత్స అందించి, వ్యాపించకుండా వైద్య, ఆరోగ్య శాఖ చర్యలు తీసుకోవాలని కమీషనర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం జిల్లాలో డ్రై డేను పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. స్లమ్ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం, వైద్య శిబిరాలు నిర్వహించడంచేయాలన్నారు. ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహనకు విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదన పు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా.మాలతి, ప్రభు త్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేశ్వర రావు, డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, డిటీసీఓ డా. సుబ్బారావు, ఇంచార్జ్ జెడ్పి సిఇఓ నాగ లక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సైదులు, డా. సీతారాం, ప్రోగ్రామ్ అధికారులు డా. చందు నాయక్, డా. రామకృష్ణ, మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఒ డా. రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.